

ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 18 సెప్టెంబరు, 2024 | పేజీలు : 6

## తెలంగాణ సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లా కీలక పాత్ర

### సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి

### రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులదేనని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 కీలకమైన రోజని, నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలు విముక్తిని పొందిన రోజు సెప్టెంబర్ 17 అని అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి సందేశం ఇస్తూ ఆగస్టు 15, 1947 న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ ,హైదరాబాద్ సంస్థనానికి రాలేదని ,అప్పటి నిజాము హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించారని, నిజాం నిరంకుశుపాలనలో భూస్వామ్య వ్యవస్థకు , జాగిర్దారి విధానం, వెట్టి చాకిరి, బలవంతంగా పన్నులు వసూలు చేయడం , రజాకారుల దాష్టికం ,ఆగడాలను తెలంగాణ ప్రజలు భరించలేక నిజామ్ వ్యతిరేక పోరాటాన్ని ప్రారంభించారని, రైతులు, మహిళలు, సకలజనులు ఏకమై హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ యూనియన్లో విలీనం చేయాలని సాయుధ పోరాటాన్ని ఉధృతం చేశారన్నారు. ఆంధ్ర మహాసభలో పనిచేసిన మహానుభావులు ఎందరో తెలంగాణ ప్రజలను చైతన్య పరచారని, ప్రత్యేకించి తెలంగాణ సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా బొమ్మగాని ధర్మభిక్షం, ఆరుట్ల రామచంద్రారెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, జిట్టా రామచంద్రారెడ్డి, సుశీలాదేవి, సుద్దాల హనుమంతు, భీంరెడ్డి నరసింహారెడ్డి, వంటి ఎంతోమంది త్యాగధనులు తెలంగాణలో స్వతంత్ర ఉద్యమాన్ని ప్రభావితం చేశారన్నారు. బండి యాదగిరి రాసిన బండేనక బండి కట్టి పాట తెలంగాణ సాయుధ పోరాటాన్ని మరో మెట్టు ఎక్కించగా, జిల్లాకు చెందిన సుద్దాల హనుమంతు వెట్టిచాకిరిని వ్యతిరేకిస్తూ పాలబుగ్గల జీతగాడ అనే పాట సాయిధ పోరాటాన్ని ఉధృతం చేసేందుకు దోహద పడిందని అన్నారు. భూస్వామ్య ,జమీందారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో నల్లగొండ జిల్లాలోని అనేక గ్రామాలు గుండ్రాంపల్లి, కడవెండి ,రావులపెంట, ఎనిమిది గూడెం, ప్రాంతాలు కేంద్ర బిందువులుగా నిలిచాయని తెలిపారు. సెప్టెంబర్ న హైదరాబాద్ రాష్ట్రాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేస్తూ నిజాం ప్రకటించారని అందుకే ఈరోజున ప్రజాపాలన దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్లు పూర్ణచంద్ర, శ్రీనివాస్ ,అదనపు ఎస్పి రాములు నాయక్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్‌డిఓ రవి, జిల్లా అధికారులు ఉన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగం చారిత్రాత్మక ఘట్టం



### సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు):** తెలంగాణ సాయుధ రైతాంగం పోరాటం ఒక చారిత్రాత్మక ఘట్టమని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం నియోజకవర్గ పరిధిలోని చిలుకూరులో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించి మాట్లాడారు.రజాకారుల పాలనలో ప్రజలు నిర్బందాలు, దోపిడిలకు గురయ్యారన్నారు. కమ్యూస్టు పార్టీ ఇచ్చిన సాయుధ రైతాంగ పోరాటాన్ని అందుకుని వేలాదిమంది తిరుగుబాబు చేసి 3వేల గ్రామాలను విముక్తి చేసి పదివేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలదన్నారు. ఈ సందర్భంగా చిలుకూరులో పోరాటం చేసిన మహిళలను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా గీత పనివారల సంఘం కార్యదర్శి కొండా కోటయ్య, రైతు సంఘం జిలల్లా కార్యదర్శి దొడ్డా వెంకటయ్య, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శులు షేక్ సాయిబల్లి,సిలివేరు ఆంజనేయులు,దొడ్డా నాగేశ్వరరావు, మండవ అచ్చయ్య,పిల్లుట్ల కనకారావు,మాదారపు లక్ష్మ య్య పాల్గొన్నారు.



### ప్రజలను మోసం చేయడానికే విమోచనం సభలు: సిపిఐ జిల్లా కార్యదర్శి సత్యం

**ప్రజాపక్షం /నల్లగొండ :** సాయుధ పోరాటంతో సంబంధంలేని బిజెపి విమోచనం పేరుతో సభలు పెట్టడం సిగ్గుచేటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం విమర్శించారు. భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం సాగిన సాయుధ పోరాట ఫలితంగా నైజాం నవాబు దేశంలో విలీనమైన సెప్టెంబర్ 17న సిపిఐ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా పార్టీ కార్యదర్శి నెల్లికంటి సత్యం ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం 4000 మంది అమరుల త్యాగాలతో ఎరుపెక్కిందని ఈ పోరాటం ఒక మహోజ్వల చరిత్రని అన్నారు. సాయుధ పోరాట చరిత్రని పాఠ్యాంశంలో పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా సాయుధ పోరాట దినాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సిపిఐ సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి శ్రావణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, పట్టణ కార్యదర్శి రమేష్ ఉన్నారు.

## నత్తనడకన సాగుతున్న ఫ్లైఓవర్ పనులు



**ప్రజాపక్షం/చిట్యాల:** 65వ నెంబర్ జాతీయ రహదారిపై చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో నిర్మించతలపెట్టిన ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. రోడ్డు, భవనాల శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా బ్రిడ్జి పనుల నిర్మాణం కోసం జూన్ 23వ తేదీన దాదాపు మూడు నెలలు కావస్తున్న పనులు మాత్రం వేగంగా సాగడం లేదు. అనేక సంవత్సరాలుగా ప్రజల విజప్తి మేరకు, భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా ఉన్నపుడు కోమటిరెడ్డి పలు దఫాలుగా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళిన నేపథ్యంలో పట్టణంలో సుమారు 800 మీటర్ల పొడవున బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం కేంద్రం రూ. 45 కోట్లు నిధులను విడుదల చేసింది. నిభందనల ప్రకారం జాతీయ రహదారి మధ్య నుండి 100 మీటర్ల వరకు గల నిర్మాణాలను కూల్చివేసుకోవాలని భవన యజమానులకు సంభందిత అధికారులు గుర్తులు వేయడం, రహదారిపై వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వీధి వ్యాపారులకు కూడా తమ తమ స్థలాలను ఖాళీ చేయాలని సూచనలు చేసి కూడా నెలలు గడిచాయి. దానికి అనుగుణంగా అనేక మంది 100 మీటర్ల లోపు ఉన్న షెడ్లు, రేకులు తొలగించుకున్నారు. కానీ బ్రిడ్జి పనులు మందకోడిగా కొనసాగుతున్నాయి. సర్వీస్ రోడ్డులో ఉన్న డ్రైనేజి కాలువలను అక్కడ అక్కడ కూల్చి వేసి పనులు జరుగుతున్నాయని మాత్రం అనిపించారు కాంట్రాక్టర్లు. గత వారం రోజులుగా రహదారిని ఆనుకుని ఉన్న చెట్ల తొలగింపు కార్యక్రమం కొనసాగిస్తున్నారు. సంవత్సరాలుగా పట్టణంలో బ్రిడ్జి లేని కారణంగా రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదాలలో అనేక మంది తమ అసువులను కోల్పోయారు. మరిన్ని ప్రమాదాలు జరుగక ముందే త్వరితగతిన పనులను ప్రారంభించి పూర్తి చేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలి





**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రం లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో ఆయన ముఖ్యఅతి థిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం, జిల్లా సమితి సభ్యులు వడ్లకొండ భారతమ్మ, నాయకులు పిట్టల శంకర్, ఎలగందుల రాజప్ప, సాయిలు, విటల్ నాయక్ పల్లపు మల్లేష్, పల్లపు రామకృష్ణ, బొమ్మరపు నాగమణి, యాట మౌనిక, సంధ్యారాణి చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ రామన్నపేట:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాల్లో భాగంగా మంగళ వారం కామ్రేడ్ బడుగు వెంకటయ్య స్థూపం వద్ద సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామో దర్ బడుగు వెంకటయ్యకు నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరు నరసిహా, ఎర్ర రమేష్, శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, వీరమల్ల వెంకటయ్య, ఉట్కూరి భగవంతం, వీరమల్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, రచ్చ యాదగిరి, పల్లె మల్లేష్, ఉట్కూరు శంకర్ పాల్గొన్నారు.



ప్రజాపక్షం/మోత్కూర్ : తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపులో భాగంగా మంగళవారం మోత్కూర్ మున్సిపాలిటీలోని కెఆర్ భవనం ముందు చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పాశుకంటి లక్ష్మీ నరసయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. సాయుధ పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరవీ రులకు ఈ సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహయ కార దర్శి యానాల దామోదర్ రెడ్డి, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పులకరం మల్లేష్, తాడూరు లక్ష్మీ నరసయ్య, నాగన్న, ఈశ్వరయ్య, మల్లెబోయిన సోమయ్య, కురి మిళ్ళ మచ్చ గిరి, ఎడ్ల యాకు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చిట్యాలః** సాయుధ పోరాట స్ఫూర్తితో యువజ ప్రజా సమస్యలపై పోరాడాలని సిపిఐ జిల్లా కమిటి సభ్యులు బొడిగె సైదులు పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని అమరవీరు స్థూపం ముందు మంగళవారం జరిగిన కార్యక్ర మంలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి జిల్లా సత్యం, నాయకులు బొడిగె బక్కశెట్టి, సీమ అంజయ్య, ఏర్పుల రాములు, జిల్లా లింగస్వామి, దుబ్బ విగ్నేష్, చెరుకు వెంకటేశం, రెడపాక శేఖర్, రత్నం లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు.





## ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ గండి పూడ్చివేత

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండల పరిధిలోని కరక్కా యలగూడెం గ్రామం వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు గండి పడింది.గత మూడు రోజుల క్రితం మంత్రి ఉత్తమ్ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌ను పరిశీలించి త్వరి తగతిన కెనాల్‌కు పడిన గండిని పూడ్చి పంట పొలాలకు సాగునీరు అందించి రైతులకు నష్టం కలగకుండా చూడాలని ఇరిగేషన్ అధికా రులను,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గరుండి పనులు పర్య వేక్షణ చేయాలని ఆదేశించారు.మంత్రి ఉత్తమ్ ఆదేశాల మేరకు ఇరి గేషన్ అధికారులు,కాంట్రాక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళ వారం దగ్గరుండి గండిని పూడ్చివేశారు.నేడు ఎంబీ కెనాల్‌ను అధి కారులు సాగునీరు విడుదల చేయనున్న నేపథ్యంలో రైతులు హర్షం వ్యక్తం మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్,కుందూరు శ్రీనివాస్‌రెడ్డి,నాగి రెడ్డి,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## 19న వాణిజ్య సముదాయం ప్రారంభం

**ప్రజాపక్షం/మోత్కూర్ :** రైతు సేవా సహకార సంఘం శాఖ మోత్కుర్ ఆవరణలో నిర్మించిన గోదాము, వాణిజ్య సముదా యము (మడిగెలు) 19/09/2024 గురువారం ఉదయం 11 గం ప్రారంభించడం జరుగుతుందని ఆ సంఘం అధ్యక్షులు పేలపుడి వెంకటేశ్వర్లు మంగళవారం విలేకరులు తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, భువ నగిరి పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్పు ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కుంభం శ్రీనివాస్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, డి.శ్రీధర్ జిల్లా సహకార అధికారి, గందర్ రావు సిఇఓ, ఎన్‌డిసిసిబి నల్గొండ, బి.అమరెందర్ రెడ్డి, మేనెజర్ ఎన్‌డిసిసి బ్రాంచ్ మోత్కూరు వారు హజరవుతారని తెలిపారు. సంఘ సభ్యులు, రైతులు, సకాలముతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై విజ యవంతం చేయాలని కోరారు.



## రామస్వామి నాయకర్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/నేరేడుచర్లః** పట్టణంలోని టెస్లా స్కూల్ నందు పెరియార్ రామస్వామి నాయ కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నియోజక వర్గ ఇంచార్జి రాపోలు నవీన్‌కుమార్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజ యనాయుడు నాయకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ దాసరి సతీష్‌కు మార్,తకెళ్ల నాగార్జున,కర్రి సతీష్‌రెడ్డి,చిలక రాజు శ్రీను, కత్తి అనిల్‌కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుర్చీలు అందజేత

**ప్రజాపక్షం/మోత్కూర్:** మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మోత్కూర్‌కు చెందిన వ్యాపారి 30 కుర్చీలను అందజేశారు. మో త్కూర్ వాస్తవ్యులైన పల్లెర్ల వెంకన్న గుప్త తండ్రి రంగయ్య, వారి సోదరుడు కీర్తిశేషులు పల్లెర్ల వీరయ్య జ్ఞాపకార్థం సిబ్బంది కూర్చోవడానికి రూ.31000తో 30 కుర్చీలు కొనుగోలు చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అందించారు. కృతజ్ఞతగా కుర్చీలు అందజేసిన దాత పర్లాల వెంకన్నను శాలువతో సన్మానించారు.



## పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడిగా పాండు గెలుపు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పట్టణ కేంద్రంలో హోరాహోరీగా జరిగిన పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా అంకం పాండు సమీప అభ్యర్థిపై 490 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. సోమవారం ఉదయం 9.30 నిమిషాలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలయ్యి రాత్రి 10 గంటల వరకు ఉత్కంఠగా కొన సాగింది. ఎలాంటి అవక తవకలకు తావు లేకుండా ఎన్నికల ఓట్ల లెక్కింపును ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శిం చారు.పొట్టబత్తిని వేణు బిట్ల గణేష్ భారత భూషణం కట్కం శ్యామసుందర్ కూరపాటి భాస్కర్ రుద్ర సూర్యప్ర కాష్ గుండేటి శివరాజ బొమ్మ హరిశంకర్ మహిళా డైరె క్టర్లు గుండు రాజేశ్వరి గుర్రం హేమలత లు మొత్తం 10 మంది గెలుపొందారు.2060 ఓట్లు పోలవ్వగా 157 ఓట్లు రద్దయ్యాయినట్లు ఎన్నికల కమిటీ ,పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షులు సీత శ్రీరాములు ఉపాధ్య క్షులు అంకం మురళి తెలిపారు.కాగా మంగళవారం తనతో పాటు ఎన్నికైన పానల్ సభ్యులతో కలిసి పద్మ శాలి ఆరాధ్య దైవమైన మద్దెలమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా దేవాలయ చైర్మన్ సూరేపల్లి రాము సభ్యులు నూతన అధ్యక్షుడిని ఘనంగా సన్మానించారు.వీరితో పాటు నూతన డైరెక్టర్లు భారత భూషణ్ బిట్ల గణేష్ రుద్ర సూర్యప్రకాష్ గుర్రం హేమలత ఆలయ ఉపాధ్యక్షుడు చింతకింది దామోదర్ ప్రధాన కార్యద ర్శి కడవేరు రమేష్ కోశాధికారి తడక వెంకటేష్,సభ్యులు వనం కృష్ణ తదితరులు ఉన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్.సైదులు చెప్పారు. సోమవారం నమ్మదగిన సమాచారం మేరకు భువనగిరి పట్టణంలోని జంఖాన్ గూడలో ఒక ఇంటిలో సోదాలు నిర్వహించగా ఇంటిలో గంజాయి విక్రయిస్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం మాల్దా జిల్లా, ఖోస్లా పార, సబ్దాల్పూర్ గ్రామానికి చెందిన జహీర్ షేక్ ను అదుపులోకి ఎక్సైజ్ శాఖ పోలీసులు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జహీర్ షేక్ నుండి సుమారుగా 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని తదు పరి చర్యల నిమిత్తం అతన్ని భువనగిరి



స్టేషన్‌లో ఎక్సైజ్ ఎస్సై కి అప్పగించగా అతని పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండుకి పంపిం చారు. ఈ సోదాలలో డిటిఎఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాధా క్రిష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. భువనగిరి ఎక్సైజ్ స్టేషన్ పరిదధిలో ఎవరైనా అక్రమంగా గంజా యిని విక్రయించిన, నిల్వ వుంచిన, మాదకద్రవ్యాలను మత్తు పదార్థాలను సేవించడం నేరం అలాంటి వారి పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీస్కుకోవడం జరు గుతుందని జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్.సైదులు తెలిపారు.

## తప్పులు లేకుండా చూడాలి



**ప్రజాపక్షం /భువనగిరిరూరల్:** ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే సూచిం చారు. మంగళవారం భువనగిరి మండలం అనాజీపురంలో జరుగుతున్న ఇంటింటి ఓటరు జాబితా నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే పరిశీ లించారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థా యిలో పరిశీలించి సవరించాలని, ఫామ్ 6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు చేయాలని, కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదు అయ్యేలా చూడాలని ఆయన బూత్ లెవల్ అధి కారులకు సూచించారు.

## సాయుధ రైతాంగ పోరాటం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** కుల, మత, ప్రాంతీయ భేదాల ప్రసక్తి లేని మహా ఉద్యమమే నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సిపిఎం జిల్లా కార్య దర్శి యండి.జంహగీర్ అన్నారు. మంగళవారం సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామం నాటి తెలం గాణ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి స్థూపానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నరసింహ పాల్గొన్నారు.



## లడ్డూ దక్కించుకున్న మాజీ వైస్ ఎంపిపి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని బోగారం గ్రామంలో మహాత్మగాంధీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు సోమవారం రాత్రి ముగిశాయి. మాజీ వైస్ ఎంపీపీ బదుల ఉమారమేష్ దంపతులు అత్యధికంగా 21116కు వేలం పాటలో లడ్డూను దక్కించుకున్నారు. ఉత్సవ కమిటీ వారు లడ్డూ ప్రసాదాన్ని వారికి అందచేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అంతటి మల్లేష్, కూనూరు శ్రీనివాస్, చెరుకు మల్లేష్, రాజు, రాంబాబు, ఆంజనేయులు, శ్రీకాంత్, అశోక్,సునీల్, నాని, ప్రవీణ్ పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/మోత్కూర్ :** బిజెపి మోత్కూర్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. బిజెపి పట్టణ కార్యాలయం ముందు అధ్యక్షులు పోచం సోమయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, పట్టణ నాయకులు చేకూరి మల్లేశం, ముత్తినేని తిరుమలేష్, జక్క మోహన్ రెడ్డి, కందుకూరి ప్రకాష్, సజ్జన మనోహర్, గొడుగు చంద్రమౌళి, మహిళా మోర్చా అధ్యక్షురాలు యేష బోయిన రమణ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాలో జాతీయ జెండా ఎగురవేసి జనగణమనతో విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఎం.శ్రీధర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కే.శ్రీనివాస్ రెడ్డి, జాతీయ జెండా ఎగరవేసి విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగాల్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు శర్మ, మాజీ ఉపసర్పంచ్ దస్తగిరి, కార్యాలయ సూపర్డెంట్ శివకుమార్ పాల్గొన్నారు.

## రాజమ్మ మృతి పట్ల శ్రద్ధాంజలి

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** నార్కట్‌పల్లికి చెందిన రాపర్తి రాజమ్మ అకాల మరణం చెందడంతో వారి మృతదేహానికి మండల మాజీ జెడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో తెలుసూరి నరసింహ, జాజుల రవి తదితరులు ఉన్నారు.



# త్వరితగతిన పనులు పూర్తిచేయాలి





**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్ :** కస్తూర్బాగాంధీ పాఠశాల భవన నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తిచేసి, భవనాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని నాగార్జున సాగర్ ఎంఎల్ఎ కుందూరు జయవీర్ రెడ్డి జిల్లా అధికారి( డీఈ ) శైలజని కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకొని ,వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్న సమస్యలను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తరి రాములు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎస్ఓ కవిత, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్ ,కలసాని చంద్రశేఖర్ జటావత్ లాలునాయక్, అనుముల అంజి, పగడాల సైదులు ,ఆవుల నాసర్ రెడ్డి ,జవహర్ నాయక్ , పిట్టల కృష్ణ ,అనుముల సాలయ్య , శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

**పేద ప్రజలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యం**

**ప్రజాపక్షం/ హాలియా:** బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సాగర్ ఎంఎల్ఎ కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మంగళవారం హాలియాలోని తహసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎంఎల్ఎ లబ్ధిదారులకు అందజేశారు. హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, తహసిల్దార్ జయశ్రీ, కమిషనర్ రామదుర్గారెడ్డి, పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, ఎడవల్లి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# శాలివాహన విశిష్ట ప్రతిభా పురస్కారం

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** డా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలోని శాలివాహనులు విద్యారంగంలో కృషి చేసిన ఉత్తమ గురువులలో శాలివాహన విశిష్టప్రతిభా పురస్కారం 2024 కు హైద్రాబాద్ కు చెందిన శాలివాహన ఛారిటబుల్ ట్రస్ట్ ఎంపిక చేసి సత్కరించునున్నట్లు శాలివాహన చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఏటికలా వీరయ్య ఆహ్వానం పంపారు. నార్కట్ పల్లి పట్టణానికి చెందిన విద్యావేత్త రాధారపు బిక్షపతి గతంలో మండల స్థాయిలో, జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా, లయన్సఖ్ ద్వారా, మీద కి తరీసా సంస్థ, వైజాగ్ ద్వారా వైజాగ్ (విశాఖపట్టణం)లోని మదర్ తెరీసా సంస్థ ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానంతోపాటు అవార్డులు పొందినారు. వివిధ సామాజిక సంస్థ ద్వారా అవార్డులు, కవిగా, రచయితగా ప్రశంసాపత్రాలు పొందారు.

# రాజీవ్ విగ్రహం పెట్టడం సరైంది కాదు





**ప్రజాపక్షం/తుంగతుర్తి:** తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతిక అయిన అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ముందు ఒక పార్టీకి చెందిన రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం సరైంది కాదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండగాని రాములు గౌడ్, గుడిపాటి వీరయ్య, మల్లేపాక వెంకన్న, రాములు, దాసు, వెంకట్, దశరథ, లింగయ్య, శ్రీను పాల్గొన్నారు.

తిరుమలగిరిలో: సచివాలయం ఎదుట మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడాన్ని నిరసిస్తూ మంగళవారం బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకేనపల్లి రఘునందర్ రెడ్డి, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సురేందర్, నాయకులు వెంకట్ రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

# నిమజ్జన శోభాయాత్రలో విషాదం

### చెరువులో పడి యువకుడు మృతి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** గణేష్ నిమజ్జన శోభాయాత్రలో విగ్రహాన్ని నిమజ్జనం చేస్తుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి చెంది విషాదం చోటు చేసుకున్న సంఘటన మండలంలోని జిబ్లక్ పల్లి గ్రామంలో మంగళవారం ఉదయం జరిగింది. స్థానికులు, ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ముష్టోని బావి జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన పబ్బతిగాని ప్రవీణ్(27) తండ్రి మల్లేష్ తన స్నేహితులతో కలిసి మండపంపై వినాయకుని ఏర్పాటు చేసుకుని నవరాత్రులు నిర్వహించి ఘనంగా గణేష్ శోభాయాత్రలో భాగంగా మంగళవారం ఉదయం 8 గంటలకు ఊరేగింపుగా వెళ్లిన యువకులలో మైలుగాని సత్తయ్య, మైలుగాని సాయికిరణ్, పబ్బతిగాని ప్రశాంత్‌లతో కలిసి చెరువు వద్దకు తీసుకెళ్లి విగ్రహాన్ని నిమజ్జనం చేసే సమయంలో మృతుడు ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయాడు. మృతుడికి ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయి ఊపిరాడక మృతి చెందాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి శవాన్ని తరలించారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం /నిడమనూ :** సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య అధికారి పుట్ల శ్రీనివాస్ ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట డిటిసిఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ గీతవాణి, డాక్టర్లు శంకర్, రఫీ, సిహెచ్ఓ రమేష్, మోతిలాల్, పీహెచ్ఎన్ రజిని, సూపర్వైజర్ స్టెల్ల, సిబ్బంది సోమయ్య, జలీల్ పాషా,మంజుల తదితరులున్నారు.

## చరిత్రను వక్రీకరిస్తే సహించం



**ప్రజాపక్షం/ నిడమనూరు:** భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వం లోజరిగిన విరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రను కొన్ని హిందుత్వ మత తత్వ శక్తులు వక్రీకరిస్తే సహించబోమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ అన్నారు. మంగళవారం నిడమనూరులో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరవీరుల చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, మలికంటి చంద్రశేఖర్, కోదండ చరణ్ రాజు,కుంచం శేఖర్,వింజమూరి శివ,తోటపల్లి బాల నారాయణ,వింజమూరి పుల్లయ్య పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ శాలిగౌరారం :** సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పి యాదగిరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సెక్రటరీ చీనా నాయక్ , పోలీస్ స్టేషన్లో ఎస్ఐ డి సైదులు, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు రాజు , అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తేనే మునుగోడు అభివృద్ధి



**ప్రజాపక్షం/మర్రిగూడ:** ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తేనే మునుగోడు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ వివక్షతతో మునుగోడు నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. ఈ ప్రాంతంలో శివన్న గూడెం, లక్ష్మాపురం సాగునీటి ప్రాజెక్టులతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు కూడా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కడపు ముత్యాలు గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, కోడాల అల్వాల్ రెడ్డి, పానుగోటి శేఖర్, మారగోని మల్లేస్ కాస దేవేందర్, మహమ్మద్ యూసుఫ్ పాల్గొన్నారు.



## ఐఐసిటి నుండి పిహెచ్‌డి పొందిన రమ్య

ప్రజాపక్షం/చిట్యాల : నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పిపూర్ గ్రామానికి చెందిన తాటి రమ్య కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సి ఎస్ఐఆర్) ఆధ్వర్యంలో నిర్వహించబడే ప్రతిష్టాత్మక మైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ నుండి రసాయన విభాగంలో పిహెచ్‌డి పట్టా పొందా రు. సిఎస్ఐఆర్ ఐఐసిటికి చెందిన డాక్టర్ మోహన క్రిష్టారెడ్డి, డాక్టర్ కె సురేష్ బాబుల ఆధ్వర్యంలో ఆమె రసాయన విభాగంలో పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. రమ్య తల్లిదండ్రులు చేనేత ఆధారిత వృత్తి పై ఆధారపడి జీవిస్తున్నారు. విద్యారంగంలో ర మ్య ఉన్నత స్థానాలను పొందటం పట్ల తల్లిదండ్రులు తాటి సోమలింగం, లావణ్య, భర్త అశోక్ కుమార్, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## రూ. 10వేల ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/చండూరు: చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చెందిన పోలే శంకర్ గత మంగళవారం రోజున బైక్ పై వెళ్తు అదుపుతప్పి కిందపడిపోవడంతో మృతి చెందాడు . ఇట్టి విషయం తెలుసుకున్న టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్‌రాంరెడ్డి మంగళ వారం పుల్లెంల గ్రామంలో మృతుడు పోలే శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపా యల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్ర మంలో పిన్నింటి నరేందర్‌రెడ్డి, పేసర్ల హరీష్, పోలే సురేష్ , ఇరిగి శివ, ఉయ్యాల సత్యనారాయణ, మారెడ్డి అరవిందర్‌రెడ్డి, ముక్కముల రాజు, సైదులు , నకిరెకంటి రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

ప్రజాపక్షం/చండూరు: చండూరు రైతు సేవా సహ కారం సంఘంలో స్వల్ప కాలిక రుణం పొంది మర ణించిన రైతు బరిగెల వెంకయ్య కుటుంబానికి సంఘం తరుపున క్లైయిమ్ అయిన 1లక్ష రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును మంగళవారం డిసిసిబి డైరెక్టర్ ,సంఘం చైర్మన్ కోడి సుష్మా వెంకన్న మృతుడి కుంటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సిబ్బంది అమరేందర్ , బరిగెల శ్రవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు చీకటి రోజు

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: తెలంగాణ ప్రజలకు సెప్టెంబర్ 17 ముమ్మాటికి చీకటి రోజేనే అని అసి స్టెంట్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకిరెడ్డి అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నల్లజెం డాలతో నిరసన వ్యక్త చేశారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు, ప్రజా సంఘాల నాయకులు నల్లెడ మాధవరెడ్డి, గుండాల సందీప్, వెంకట్ యాదవ్ పాల్గొన్నారు.



# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి



ప్రజాపక్షం/సూర్యాపేట: వైద్యులు రోగులకు మెరు గైన వైద్య సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకరావాలని జనరల్ ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మీ అన్నారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా జనరల్ ఆసుప త్రిలో ఆమె జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు, సిబ్బంది మర్యాదగా వ్యవహరిం చాలన్నారు. మహిళల ఆరోగ్యాలను కాపాడేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నేటి తరం యువత మద్యం, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. జనరల్ ఆసుపత్రికి గ్రామీణ ప్రాంతాల ప్రజలు అధి కంగా వస్తారని వారికి మంచి వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ హెచ్ఓడి డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రామకృష్ణ, వైద్యులు ప్రశాంతి, రమేష్, గురురాజ్, యశ్వంత్, జనార్ధన్, హరికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



ప్రజాపక్షం/నూతనకల్: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాల యాలు, పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి మిఠా యిలు పంపిణీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ కార్యాల యంలో ఎంపిడిఓ సునీత, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మహేంద్రనాథ్, మండల విద్యాశాఖ అధికారి కార్యా లయంలో ఎంఈఓ రాములు నాయక్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి అశ్రిత రెడ్డి, పశువైద్యాధికారి కార్యాలయంలో రవి, రైతు వేదికలో వ్యవసాయ అధికారి మురళీబాబు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు.

# కృత్రిమ గర్భాధారణను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/తుంగతుర్తి: జాతీయ కృత్రిమ గర్భాధా రణ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం తుంగతుర్తి ప్రభుత్వ పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా జిల్లాలో 54వేల పశువులకు ఉచిత కృత్రిమ గర్భాధారణ చేయనున్నట్లు తెలిపారు. దీని కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో జిల్లాలోని పశువుల వివరాలను పొందుపర్చినట్లు తెలిపారు. రైతు తమ పశువులకు తప్పనిసరిగ్గా ట్యాగ్‌లను వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు బి వెంకన్న, రవి ప్రసాద్, సిబ్బంది మహేందర్, బుచ్చిబాబు, గణేష్, విజయ్, ఉపేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపితో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం



ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్: తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ సందర్భంగా మంగళవారం నల్ల గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో సీనియర్ నాయకులూ తుమ్మల మధుసూ దన్ రెడ్డి , కసిరెడ్డి శేఖర్ రెడ్డిలు జాతీయ జెండా, పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 రోజున తెలం గాణ నిజాం నిరంకుశ రాజరిక పరిపాలన అంత మొందించి విమోచనం కలిగించి భారత యూనియ న్‌లో విలీనమై ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాపరిపాలన సాగిన రోజు సెప్టెంబర్ 17 అన్నారు. తెలుగుదేశం పార్టీ కర్షకులు, కార్మికులు, రైతులు, ఇతర అన్ని వర్గాల ప్రజలను సమానంగా వ్యవరించిన పార్టీ అంటే అది తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. ఈ సెప్టెంబర్ 17 సందర్భంగా తెలంగాణ ప్రజలం దరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌వి యాదవ్, గుండు వెంకటేశ్వర్లు , కూరెళ్ల విజయకుమార్,రవి, భూతం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహం స్ఫూర్తిదాయకం

ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి వ్యతిరేకంగా పనిచేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహం విలువ ప్రతిష్టను మసకబార్చారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహానికి బదులుగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించినందుకు నిరస నగా మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ నాగార్జున డిగ్రీ కళాశాల వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి ఆ పార్టీ ముఖ్య నేతలు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజ లకు తెలంగాణ తల్లి విగ్రహం ఒక స్ఫూర్తిదా యక మని అహింసాయుతంగా జరిగిన తెలంగాణ ఉద్య మానికి ఊపిరి నింపి అడుగడుగునా ఉద్యమ స్ఫూ ర్తిని కలిగించిందన్నారు. కెసిఆర్ అత్యంత తాము తిరిగి అధికారంలోకి రాగానే ఆ స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని తెలియజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మాజీ ఆర్ఓ మాలే శరణ్య రెడ్డి,కోఆప్షన్ సభ్యులు సత్యనారాయ ణ, జమాల్ ఖాద్రి పాల్గొన్నారు.



## తెలంగాణలో ప్రజాపాలన



ప్రజాపక్షం/మిర్యాలగూడ: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో ప్రస్తుతం ప్రజాపాలన కొన సాగుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సబ్ కలెక్టర్ కార్యాల యంలో సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్ జాతీయజెండాను ఎగురవే శారు.

## దాతల సహకారం మరువలేనిది



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని ప్రధానోపాధ్యాయురాలు శిరీష అన్నారు. మంగళ వారం మండలంలోని జప్తివీ రప్పగూడెం పాఠశాల విద్యా ర్థులకు మధ్యాహ్న భోజన సమయంలో తాగునీటి కొరత ఉన్నం దున ప్రముఖ పారిశ్రామిక వేత్త గుడిపాటి నవీన్ రూ.35వేల విలువ చేసే వాటర్ ఫిల్టర్‌ను పాఠశాలకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గుడిపాటి కోటయ్య, దామోదర్ రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, జలరాం, చంద్రకళ పాల్గొన్నారు.

## సాయుధ పోరాట వారోత్సవాలు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను మంగళవారం ఎంసీపీ ఐయూ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు ఎంసీపీఐయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర నాయ కులు కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, ఎస్‌కె.నజీర్, వస్కుల మట్టయ్యలు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించింది భీంరెడ్డి నరసింహారెడ్డి, మద్దికాలయల ఓంకార్, దేవులపల్లి వెంకటేశ్వర్లు అని అన్నారు. పోతుగంటి కాశీ, భరత్, సోమన్న,జ్యోతి, ఉగ్రయ్య, మారయ్య, కోటయ్య, కిరణ్, సందీప్, మురళి, హరి, ప్రశాంత్, పవన్, లింగమ్మ, ఇమ్మానియేల్, లక్ష్మణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పట్టణంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజ యసింహారెడ్డి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి, రాష్ట్రానికి సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సచివాలయం ముందు ఆవిష్కరించడం తెలంగాణ తల్లిని అవమానించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కుందూరు వీరకోటిరెడ్డి, ఆంగోతు లలితహాతీరాంనా యక్, ఎండి.ఇలియాస్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం







**ప్రజాపక్షం/సూర్యాపేట:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌పి కార్యాలయంలో జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్, జెడ్‌పి కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.
కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో.. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డిలతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చకిలం రాజేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు మంగళవారం జాతీయ పతాకావిష్కరణ గావించారు. కాగా ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ సుధాకర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ఎం డి సుభాన్ లు జెండా ను ఎగురవేసి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ ఘనతను చాటారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజీ ఎంపీటీసీలు పాశం శ్రీనివాస్ రెడ్డి, పుల్లెంల ముత్తయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సట్టు సత్తయ్య, పుల్లెంల శ్రీనివాస్, పుల్లెంల అచ్చాలు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో యాకుబ్‌నాయక్, తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానాచార్యులు డాక్టర్ రాహత్‌ఖానం జాతీయ జెండాను ఆవిష్కరించారు.



ప్రజాపక్షం/కోదాడః పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో మంగళవారం వేనేపల్లి శ్రీనివాస రావు అధ్యక్షతన ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన తెలంగాణ గీతంను ఆలపించారు.సర్దార్ వల్లబాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో బొల్లు రాంబాబు,అమృతారెడ్డి,పందిరి రఘువరప్రసాద్,విద్యాసాగర్‌రావు,పొట్ట జగన్‌మోహన్‌రావు, భ్రమరాంభ,గడ్డం నరసయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చిట్యాలః** రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణం, మండలంలోని పలు గ్రామాలలో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘణంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వక్తలు సెప్టెంబర్ 17వ తేది విషిష్టతను సభికులకు తెలియజేశారు. మున్సిపల్ కార్యాలయం ముందు చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, తహిసిల్దార్, ఎంపిడివో కార్యాలయాల ముందు ఆయా కార్యాలయ అధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు.



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి అమరులకు ఘనంగా నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్‌ఓ దయానందం, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శశికుమార్, పోలీస్ స్టేషన్‌లో సిఐ శ్రీను నాయక్, రైతు సేవా సహకార సోసైటిలో సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, పంచాయతీరాజ్ కార్యాలయంలో డిఇ లింగా నాయక్, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఇఓ బోయిని లింగయ్య, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ బాలకృష్ణలు జాతీయ జెండాలను ఎగురవేసి అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.
**తిరుమలగిరి:** మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకంను ఆవిష్కరించారు. మున్సిపల్ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్‌ఓ హరిప్రసాద్, మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ చాగంటి అనసూర్యరాములు, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి శ్రీధర్, పోలీస్ స్టేషన్ల ఎస్‌ఐ సురేష్, ఎంఇవో కార్యాలయంలో ఎంఇఓ శాంతయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు వై నరేష్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు.
**ప్రజాపక్షం/భువనగిరి:** భువనగిరి పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో



భాగంగా చైర్‌పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామాంజుల రెడ్డి, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, పుర ప్రముఖులు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం /నార్కట్ పల్లి : విద్యార్థులు బాధ్యతలను చేత పట్టి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి విద్యార్థులను అధ్యాపకులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య రేఖ, ఆచార్య ఆకుల రవి, డా ప్రేమ్సాగర్, డా మారం వెంకటరమణారెడ్డి, డా దోమల రమేష్, ఆచార్య వసంత, డా రూప, డా మిరియాల రమేష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /నిడమనూరుః** తెలంగాణ రాష్ట్రం (హైదరాబాద్) నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన సందర్భంగా సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జై కృష్ణయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్లో ఎస్సై జై గోపాల్ రావు, మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి చందర్రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రఫీ జాతీయ జెండాలు నెరవేసి జాతీయగీతం ఆలపించారు.



**ప్రజాపక్షం/మోత్కూర్:** తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంతో మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.అరవిందరాయుడు, టి.అంజయ్య, రాంప్రసాద్ పాల్గొన్నారు.
**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 17వ తేదీని ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం తాసిల్దారు కార్యాలయంలోఎమ్మార్వో శ్రీకాంత్ రెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పాల్గొన్నారు.



## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైంది. ఈ ఘటన మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్‌సి కాలనీకి చెందిన ఇరిగి మరియమ్మ తనకున్న గేదేలను మేపుకుంటూ జీవనం సాగిస్తుంది. రోజు మాదిరిగానే గేదేలను మేపడానికి వెళ్ళింది. సాయంత్రం 5 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్‌కు గురియై ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఆ సమయానికి ఆమే కుమారుడు లారీ డ్యూటీ దిగి ఇంటికి వచ్చేసరికి ఇంట్లోంచి మంటలు పొగ రావడంతో ఫైర్ ఇంజన్‌కు ఫోన్ చేశారు. ఫైర్ ఇంజన్ వచ్చేసరికి స్థానికులతోకలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఇంట్లో ఉన్న కూలర్, టీవీ, బీరువా, ఫర్నిచర్, బియ్యం, నగదు ,సర్టిఫికెట్ లు ,వేసుకునే బట్టలతో సహా రూ.3 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితురాలు వాపోయారు. ఇంట్లో ఎవరూలేని సమయంలో షాట్ సర్క్యూట్ కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

## బిసి కమిషన్ చైర్మన్‌ను కలిసిన ఆర్‌డిఆర్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు సూర్యాపేటకు మంగళవారం విచ్చేసిన తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ జి నరేందర్‌ను మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కల్పి పూలమొక్కను అందజేశారు. అనంతరం వారి మధ్య ఉన్న అనుబంధాన్ని నెమరవేసుకున్నారు. ఆర్‌డిఆర్‌తో పాటు ఆయన తనయుడు ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, చకిలం రాజేశ్వర్ రావు ఉన్నారు.

## బస్సు, బైక్ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/నూతనకల్:** బస్సు, బైక్ ఢీకొని ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మండలంలోని ఎర్రపహడ్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా కొరవి మండలం చింతపల్లికి చెందిన పులుసు మల్లేష్, శ్రీనులు బైక్‌పై గల్లీలో నుండి మొయిన్ రోడ్డుపైకి వెళ్లడంతో వెనుక నుండి వస్తున్న ఆర్‌టిసి బస్సు బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మహేంద్రనాథ్ తెలిపారు.

## కేర్ టేకర్లను నియమించాలి

**ప్రజాపక్షం/మోత్కూర్:** తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు బోధనేతర విధులు నుండి విముక్తి కలిగించాలని, స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత గురుకుల విద్యాలయాలు అనేక మంది విద్యార్థులను ఉజ్వల భవిష్యత్తును తీర్చి దిద్దడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయనీ అన్నారు. కానీ ఆ గురుకులాల్లో పని చేసే అధ్యాపక ఉపాధ్యాయులకు మాత్రం సమస్యల నిలయాలుగా మారాయని అన్నారు. ఈ నెల 28న జరగబోయే మహా ధర్నాకు గురుకుల ఉపాధ్యాయులంతా హాజరవ్వాలని పిలుపునిస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక ఉపాధ్యాయ బృందం నరేష్, మధు సూధన్, క్రాంతి, నర్సింహా, వెంకన్న, సరిత, మమత తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/మోత్కూరు** : రాష్ట్ర సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ మోత్కూరు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పాత బస్టాండ్‌లో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, నాయకులు బయ్యాని పిచ్చయ్య, కొండ సోమల్లు, మర్రి అనిల్ కుమార్, మంచే గోవర్ధన్, దబ్బటి శైలజ కట్ట ఇంద్రజ్యోతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో రోడ్డు మరమ్మతు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండలంలోని గుజ్జ చలిమెడ గ్రామాల మధ్య గుంతలమయంగా ఏర్పడ్డ రోడ్డును మరమ్మత్తు చేయాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే రోడ్డును తాత్కాలికంగా మరమత్తు చేసుకునేందుకు నిధులు సమకూర్చినట్టు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో గుంతలమయంగా మారిన రోడ్డును మట్టి పోసి మరమ్మతు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎలిజాల రామచంద్రం, నాయకులు ఎర్ర వెంకటేశం, నర్రి జగదీష్, చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ శ్రేణుల నిరసన

**ప్రజాపక్షం/నూతనకల్:** తెలంగాణ సచివాలయంలో రాజీవ్ గాంధి విగ్రహాన్ని పెట్టడాన్ని నిరసిస్తూ బుధవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, గాడుదుల లింగరాజు, చూడి లింగారెడ్డి, సైదులు, కొచ్చర్ల బాబు, వెంకన్న, వీరు యాదవ్, యాదగిరి, కోటేష్, అవిలయ్య, కృష్ణచారి పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పట్టణ కేంద్రంలోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవస్థానంలో అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువైన మట్టితో చేసిన మహాగణపతిని నవరాత్రుల్లో విశేష పూజలు చేసి సోమవారం రాత్రి సాంప్రదాయబద్ధంగా డిజె సౌండ్ హోరు లేకుండా శాస్త్రీయ మంగళ వాయిద్యాలచే పూల రథంపై ఉరేగింపుగా నిమజ్జన శోభాయాత్రను కనుల పండువగా నిర్వహించారు. .

## ప్రజా పాలన దినోత్సవం

**ప్రజాపక్షం/చండూరు:** సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవంను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. చండూరులోని రైతు సేవా సహకార సంఘం ఆవరణలో చైర్మన్ కోడి సుష్మా వెంకన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపిడిఓ మాధవరెడ్డి , మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న , కొండాపురం ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం భూతం ముత్యాలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం





**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మండలంలోని వివిధ కార్యాలయాల్లో జాతీయ జెండాను మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి రాజారాం, మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో రాములుతోపాటు వివిధ కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మండల వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఇందిర, సబ్ రిజిస్ట్రార్ తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో సబ్ రిజిస్ట్రార్ తహసిల్దార్ శాంతి లాల్, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీ ఆవరణలో స్పెషల్ ఆఫీసర్‌లు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. వివిధ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు.

ప్రజాపక్షం/భువనగిరి: భువనగిరి పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో భాగంగా చైర్‌పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామాంజుల రెడ్డి, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, పుర ప్రముఖులు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొరటికల్‌లో సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని పాఠశాలలో జరిగిన వేడుకల్లో స్వతంత్ర భారతదేశ తొలి హోమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాల అలంకరించారు. జాతీయ జెండా ప్రధానోపాధ్యాయులు డి.వెంకన్న ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు స్వామి, శ్రీనివాస చారి, అనురాధ, వెంకటేశంలు పాల్గొన్నారు.



# సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే అని సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా అమరవీరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటికొండ విజయమ్మ, శంకర్ రెడ్డి, సుదర్శన్, అంతయ్య, ప్రభాకర్, మల్లయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగ ఫలితమే నిజాం రజాకార్లతో తెలంగాణ విముక్తి జరిగిందని సామాజిక తెలంగాణ మహాసభ కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, యాదవ సంఘం బుక్కరాజు తిరుపతిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, అబ్రహ్మం పాల్గొన్నారు. జిల్లా నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోత్కూర్:** నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సిపిఎం మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో అమరులైన కామ్రేడ్ వనం విశ్వనాదం, కురిమేటి ఎర్ర మల్లయ్య, రాచకొండ రాజాలు స్థూపాల వద్ద జెండా ఎగురవేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, కురిమేటి యాదయ్య, దడిపల్లి ప్రభాకర్, మెతుకు అంజయ్య పాల్గిన్నారు.



# రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

**ప్రజాపక్షం/మోతె:** అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం మామిళ్ళగూడెం సబ్ స్టేషన్ నుండి సరైన కరెంటు రాకపోవడంతో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూడలి, సర్వారం, రాయికుంట తండ, రంగాపురం తండ, నర్సింహ్మాపురం, తుమ్మగూడెం, ఉర్లుగొండ, నెరడవాయి, గోపతండ, గొల్లగూడెం గ్రామాల్లో పాలేరు వాగు ఉధృతితో నిలిచిపోయిన కరెంటు నేటికి పునరుద్దరించలేదన్నారు. దీంతో 300 ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోయాయని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే విద్యుత్‌ను పునరుద్ధరించి, వరదలకు కొట్టుకుపోయిన, ఎండిపోయిన పొలాలకు ఎకరానికి రూ. 10వేల ఆర్థికసాయం అందించాలన్నారు. ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, నాయకులు దేవుల నాయక్, భిక్షం, మల్లయ్య, మల్సూర్, సురేష్ పాల్గొన్నారు.






## చార్లెట్స్‌ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/చివ్వేంల:** చార్లెట్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జిల్లా అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు అన్నారు. తుఫాన్ ప్రభావంతో వరదలతో నష్టపోయిన ఖమ్మం వాసులను ఆదుకునేందుకు మంగళవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు, దుప్పట్లు, దుస్తులను పంపిణీ చేసేందుకు వెళ్తున్న వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథపిల్లల ఆశ్రమాన్ని నడుపుతూ కరోణ లాంటి విపత్తు సమయంలో ఎన్నో కుటుంబాలకు చార్లెట్స్ ఫౌండేషన్ చేయూతనివ్వడం అభినందనీయం అన్నారు. ఖమ్మంలో 100 మంది బాధితులను ఆదుకునేందుకు నిర్వహకులు చాటోతు రాజును తీసుకున్న నిర్ణయాన్ని ఆయన హర్షించారు. ఈ కార్యక్రమంలో చివ్వేంల ఎస్ఐ వెంకట్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

## గండిని పూడ్చడంలో విఫలం



**ప్రజాపక్షం/కోదాడ:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నడిగూడెం మండలంలోని కాగితరామచంద్రాపురం వద్ద సాగర్ ఎడమకాల్వకు పడిన గండిని పూడ్చడంలో రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పూర్తిగా విఫలం చెందారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఘాటుగా విమర్శించారు.మంగళవారం కోదాడ మండలంలోని గణపవరం,ఎర్రవరం, రామ లక్ష్మీపురం,భీక్యాతండా, తొగర్రాయి గ్రామాలలో ఎడమకాల్వ ఆయకట్టు కింద ఎండిపోతున్న వరిపొలాలను ఆయన పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎడమ కాల్వ ఆయకట్టు రైతులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ఈనెల 30న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేయనున్న ధర్నాను జయప్రదం చేయాలని పివైఎల్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు 4 లేబర్ కోడ్‌లను, 3 నేర చట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం ఆపాలని, కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్, స్కీం వర్కర్‌లను పర్మినెంట్ చేసి 26 వేలు కనీస వేతనం చెల్లించాలని, అసంఘటిత రంగ కార్మికులు హమాలీ ఆటో అండ్ మోటారు వర్కర్స్ కు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని కోరారు.బీడీ కార్మికులతో పాటు,రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 73 షెడ్యూల్ రంగాల కనీస వేతన జీఓ లను పెరుగు తున్న ధరలకు అనుగుణంగా సవరించి విడుదల చేయాలని,తదితర సమస్యలను డిమాండ్ లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీవై ఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ, కె. బిక్ష పతి, రాజ్ కుమార్, సీ.హెచ్.శ్రీను,లఖ్ వీర్, పి.బాలకృష్ణ, జోగి కుమార్,ఎం.మల్లేష్,కారు సన్ని, జి.నవీన్, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

